క్లుప్తంగా

15నుంచి వేసవి శిక్షణ శిబిరాలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 15 నుంచి వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ శిబిరంలో చెస్, క్యారమ్, కరాటే, యోగా, స్కీప్పింగ్, డ్రాయింగ్, రింగ్‌బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్ క్రీడలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులందరు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 15నుంచి వేసవి శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ తరగతుల్లో భాగంగా ఇండోర్, అవుట్ డోర్ క్రీడలు, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్ర లేఖనం విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నటట్లు తెలిపారు. చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు 98482 90705 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

సీపీఐలో చేరిక

రామన్నపేట: మండలంలోని బోగారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం ఆ పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ సమక్షంలో సీపీఐలో చేరారు. పార్టీలో చేరిన తెలుసూరి మల్లేశం, కూనూరు కబీర్‌దాస్‌కు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎర్ర రమేష్, ఊట్కూరి భగవంతం, రచ్చ యాదగిరి, క్లెం యాదగిరి, ఊట్కూరి కృష్ణ, పర్సా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

బీబీనగర్ : స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదగిరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం బీజేపీ సంస్థాగత నిర్మాణం, నూతన కమిటీ ఏర్పాటు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, ప్రభాకర్, బలరాం, లక్ష్మారెడ్డి, సందానందం గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు చేపట్టాలి



సభ్యత్వం అందజేస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : కురుమ సంఘం సభ్యత్వ నమోదు చేపట్టాలని కురుమ సంఘం మండల అధ్యక్షుడు బండ పర్వతాలు అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణం గెస్ట్‌హౌజ్‌లో క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బండి నాగయ్య, పట్టణ అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, జన్నెం బిక్షపతి, పిక్క శ్రీనివాస్, బండి శ్రీను, పత్తి వెంకటేష్, నర్సింహులు, కొమురయ్య, ఎగ్గిడి రవి, జెట్ట సిద్దులు, మల్లేషం, కూళ్ల సిద్దులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆలేరురూరల్ : మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన దూడల ఆంజనేయులు ఇటీవల మృతి చెందాడు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు మంగళవారం మృతిడి కుటుంబానికి పరామర్శించి రూ. 20 వేల విలువ చేసే కుట్టు మిషన్, రూ.10 వేల విలవ గల బ్లౌజ్, స్కర్ట్ వస్త్రాల మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు దూపటి వెంకటేష్ దూడల లక్ష్మణ్, వెంకటేష్, లక్ష్మన్, వీరస్వామి, సిద్ధయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని అన్నంపట్ల గ్రామంలో ఇటీవల కురిసిన వర్షానికి పర్రె బొడమ్మ ఇంటి స్లాబ్ పెచ్చులూడడంతో కుటుంబ సభ్యులు గాయపడ్డారు. మంగళవారం బీజేవైఎం యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి తరుణ్‌రెడ్డి పరామర్శించి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొట్ట నవీన్‌కుమార్, దేవురుప్పుల శ్రీధర్, కొండేష్‌గౌడ్, వంశీ, ప్రదీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట: మండలంలోని నర్సాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రమాదవశాత్తు జారిపడి హమాలీ కార్మికుడు నీల జహంగీర్ చేయి విరిగింది. మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ చింతలపురి భాస్కర్‌రెడ్డి రూ. 5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం పాల్గొన్నారు.

సిబిల్ స్కోర్ నిబంధన తొలగించాలి

చౌటుప్పల్ రూరల్ : రాజీవ్ యువ వికాస్ పథకంలో సిబిల్ స్కోర్ నిబంధన తొలగించాలని సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్ అన్నారు. సిబిల్ స్కోర్ ఉంటేనే బ్యాంకు రుణాలు మంజూరు చేస్తామని చెప్పడంతో నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

చీకటిపడితే బిక్కుబిక్కు !

- రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై వెలగని లైట్లు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



చీకటిమయంగా ఉన్న రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి

ఆలేరు : ఆలేరు పట్టణంలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఉన్న విద్యుత్ దీపాలు నెలలుగా వెలగడం లేదు. రాత్రయితే వంతెన మార్గం చీకటిమయంగా మారుతుండడంతో ఈ ఫ్లై ఓవర్ పై రాత్రి ప్రయాణం చేయాలంటే వాహనదారులు వణికిపోతున్నారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ బ్రిడ్జి దాటాల్సిన పరిస్థితి నెలకొంది. కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ఈ వంతెనపై విద్యుత్ దీపాల నిర్వహణ సరిగా లేకపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు నిత్యం ఈ మార్గంలో ప్రయాణం చేస్తున్న ఎవరూ ఈ సమస్యను పట్టించుకోకపోవడం విమర్శలు వినిపిస్తున్నాయి.

రెండు కిలోమీటర్లు అంధకారం..

ఆలేరు పట్టణంలోని మంతపురి మార్గం నుంచి రఘునాథపురం రోడ్డు వరకు సుమారు రెండు కిలో మీటర్ల పొడవుతో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిని ఐదేళ్ల క్రితం నిర్మించారు. వంతెన ప్రారంభ సమయంలో వంతెనపై 30 విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. కొంత కాలం విద్యుత్ దీపాల నిర్వహణ బాగానే ఉన్నా.. తరువాత విద్యుత్ దీపాల నిర్వహణ గాలికి వదిలేశారు. దీంతో వంతెనపై సగానికి పైగా విద్యుత్ దీపాలు వెలగడం లేదు. వెలుతురు లేకపోవడంతో చిన్నపాటి వాహనాలపై వెళ్లేవాళ్లు భయపడుతూ ప్రయాణం చేయాల్సి వస్తోంది. రాత్రి వేళల్లో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పలువురు వాపోతున్నారు. వంతెన పైకి ప్రవేశించేటప్పుడు, బయటకు వచ్చే సమయంలో ఎలాంటి సూచిక బోర్డులు లేవు. ఇటీవల వంతెన ముగింపు వద్ద రెండు ప్రమాదాలు జరిగగా పలువురి గాయాలయ్యాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ లైట్లు, సూచికబోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



రైల్వే ఫ్లైఓవర్ వంతెనపై విద్యుత్ దీపాలు వెలగడం లేదు. వంతెన చీకటిమయంగా ఉండడంతో వాహనాలు నడిపేందుకు ఇబ్బందులు పడుతున్నాం. వంతెన ముగింపు వద్ద రేడియం సూచిక బోర్డులు, వంతెనపై విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలని కోరుతున్నాం.

– ఎమ్మా భాస్కర్,ఆలేరు

సమస్యను పరిష్కరిస్తాం



రైల్వే వంతెనపై విద్యుత్ దీపాల సమస్యను పరిష్కరిస్తాం. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి నూతన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయిస్తాం. వంతెనపై విద్యుత్ దీపాల నిర్వహణ సరిగా ఉండేలా చూస్తాం.

–శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, ఆలేరు

బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర



రామన్నపేటలో నిర్వహించిన తిరంగా యాత్రలో పాల్గొన్న బీజేపీ నాయకులు

రామన్నపేట : ఆపరేషన్ సింధూర్ విజయోత్సవంలో భాగంగా మంగళవారం రామన్నపేటలో బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా యాత్రను నిర్వహించారు. స్థానిక సుభాష్ సెంటర్ నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, పార్టీ మండల అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి రాష్ట్రకమిటీ సభ్యుడు అంజయ్య, నాయకులు కట్ట యాదయ్య, వెంకటేష్, బట్టి రమేష్, బెల్లి లింగస్వామి, మల్లికార్జున్, మధు, పెండెం శ్రీను, ఐలయ్య, రాము, బద్దుల మల్లేష్, జల్ల లక్ష్మీ నారాయణ, రాపోలు స్వామి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

భువనగిరి : ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆటో డ్రైవర్లకు నెలకు రూ.12వేలు చెల్లించి ఆదుకోవాలన్నారు. ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆటో ఆకలి కేకలు మహాసభలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆటో యాత్రను జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో ఆటో జేఏసీ జిల్లా అధ్యక్షుడు కొమ్ము జగదీష్, కర్తాల శ్రీనివాస్, నాయకులు జగదీష్‌బాబు, సురేష్, మాటూరి బాలరాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం



భువనగిరి : కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు



రామన్నపేట : కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

భువనగిరి : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి పోలేరమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమాంబ కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దగురువు మహాదేవ్ శక్తి సంస్థాన్ శ్రీ శివరాజ యోగికృష్ణ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు వలబోజు చంద్రమౌళి చారి,ఉపాధ్యక్షులు నరేంద్రచారి,కార్యదర్శి నర్సింహా చారి, పూజారులు హరికృష్ణచారి, తరుణ్, సూర్యచారి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో జమదగ్ని సమేత శ్రీ ఎల్లమ్మతల్లి కల్యాణ మహోత్సవాన్ని మంగళవారం కనులపండువగా నిర్వహించారు. బొడ్రాయి, గ్రామదేవతలకు బోనాల సమర్పణ అనంతరం అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం పందిళ్ల విద్యాసాగరశర్మ, ఆలయ పురోహితుడు వనం వెంకటేశంశాస్త్రి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కల్యాణంను నిర్వహించారు. వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అరకిలో వెండి బహూకరించిన రాపోలు శ్రీనివాస్-పద్మశ్రీ దంపతులను సన్మానించారు అనంతరం శ్రీ మారెమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పున్న నరసింహ, ఉత్సవ కమిటీ చైర్మన్ ఎడ్ల నరేందర్‌రెడ్డి మాజీ సర్పంచ్‌లు ఎడ్ల మహేందర్ రెడ్డి, తాళ్లపల్లి సత్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, తాటిపాముల శేఖర్‌గౌడ్, కోశాధికారి మదూరి నర్సింహ రావు, కమిటీ సభ్యులు ఆవనగంటి లింగస్వామి, కర్రె రమేష్, కరెకంటి శ్రీశైలం పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న డాక్టర్ ప్రమీల

భువనగిరి: మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సార్ప్ స్వచ్ఛంద సంస్థ పట్టణ అధ్యక్షురాలు ప్రమీల, ఎస్సై లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సార్ప్ సంస్థ ఆధ్వర్యంలో లింగ ఆధారిత సమస్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహిళలకు, పిల్లలకు కల్పిస్తున్న హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. సమావేశంలో అనంతలక్ష్మీ, రమణ, సాయి శోభ, భార్గవి, హర్షనిఖిత, స్వర్ణలత, సరిత, కవిత, సరిత, శోభ, కృష్ణవేణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

టీబీని సకాలంలో గుర్తిస్తే నివారించొచ్చు



టీబీ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి చింతకింది కాటంరాజు

చౌటుప్పల్ : టీబీని సకాలంలో గుర్తిస్తే నివారించొచ్చని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ యశోధ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని పీహెచ్‌సీలో మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు ఆధ్వర్యంలో సీవై టీబీ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబీ వ్యాధి ఉన్న వారితో కలిసి జీవనం సాగిస్తున్న వ్యక్తులకు పరీక్షలు నిర్వహించడం ద్వారా టీబీ వ్యాధిని ముందస్తుగా గుర్తించి చికిత్స అందించొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, వరకుమారి, వేణుగోపాల్, సరళ పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎడ్ల బండ్ల ప్రదర్శన



ఎడ్ల బండ్లతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న గ్రామస్తులు

అడ్డగూడూరు: మండల కేంద్రంలో శ్రీ కోదండ రామస్వామి ఆలయ వార్షిక ఉత్సవాలు మంగళవారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా శ్రీ కోదండరామస్వామి ఆలయం చుట్టూ ఎడ్ల బండ్లు , ట్రాక్టర్లతో గ్రామస్తులు ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నారబోయిన వెంకటేశం, అర్చకులు వెంకటచారి, సీతారామశర్మ, కమిటీ సభ్యులు సోమిరెడ్డి, మాదవరెడ్డి, మల్లయ్య, అనంతచారి పాల్గొన్నారు.

శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలి

భువనగిరి : శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల భవనంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ నెల 20న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నర్సింహ, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, యానాల దామోదర్ రెడ్డి, సత్యనారాయణ, రాములు, ఇమ్రాన్, శంకర్, సహాయ కార్యదర్శులు వెంకటేష్, హేమలత, సబిత మల్లేష్, జయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జాయింట్ డైరెక్టర్‌గా చెన్నకేశ్వర్



రామన్నపేట : ఆల్‌స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జాయింట్ డైరెక్టర్‌గా రామన్నపేటకు చెందిన షటిరియో స్టైల్ అకాడమీ జిల్లా ఉపాధ్యక్షుడు అప్పం చెన్నకేశ్వర్ ఎన్నికయ్యారు. మంగళవారం భువనగిరిలో జరిగిన అసోసియేషన్ సమావేశంలో నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మార్షల్ ఆర్ట్స్‌లో రాణించాలన్నారు. యువతకు మార్షల్ ఆర్ట్స్ నేర్పించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతానన్నారు. తీర్చిదిద్దుతానన్నారు. తన నియామకానికి సహకరించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

సాగులో రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి



భూదాన్‌పోచంపల్లి : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శాస్త్రవేత్త చంద్రమోహన్



తుర్కపల్లి : రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త ఇందూదర్ రెడ్డి



చౌటుప్పల్ రూరల్: పెద్దకొండూర్‌లో మాట్లాడుతున్న శాస్త్రవేత్త రాములు

భూదాన్‌పోచంపల్లి : సాగులో రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు చంద్రమోహన్, బాలచందు అన్నారు. మంగళవారం మండలంలోని శివారెడ్డిగూడెంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సాగు ఖర్చులు తగ్గించుకొని రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. నత్రజని ఎరువులు తగ్గించి అవసరం మేరకు రసాయన ఎరువులను వాడాలన్నారు. సేంద్రీయ సేద్యం, ఆరుతడి పంటలు, పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల విధానాలను అవలంబించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ శైలజ, ఏఈఓలు శిరీష, వ్యవసాయ విద్యార్థులు రామకృష్ణ, ఝాన్సీ, మాజీ ఉపసర్పంచ్ నారి రాజేందర్, వారాల రాంచంద్రాడ్డి, వారాల వెంకట్‌రెడ్డి, మేకల రామకృష్ణారెడ్డి, మేకల సంజీవరెడ్డి, నర్సిరెడ్డి, వసం పాల్గొన్నారు.

రైతులు పంటల మార్పిడి చేయాలి

చౌటుప్పల్ రూరల్ : రైతులు ప్రతి సంవత్సరం ఒకే పంట వేయకుండా పంట మార్పిడి చేసుకోవాలరి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ రాములు పరమేశ్వరి, అనిల్‌కుమార్‌లు అన్నారు.చౌటుప్పల్ మండలం పెద్దకొండూర్ గ్రామంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంట సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. అధిక రసాయన ఎరువులు వినియోగం తగ్గించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఓ ముత్యాల నాగరాజు, మాజీ సర్పంచ్ కాయితీ రమేష్,వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య, పీఏసీఎస్ డైరెక్టర్ గుండెబోయిన రూపమ్మమల్లేష్ పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులు వాడాలి

తుర్కపల్లి : పర్యావరణ పరిరక్షణకు రైతులు సేంద్రియ ఎరువులను వాడాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఇందూదర్ రెడ్డి అన్నారు. మండలంలోని మల్కాపురం గ్రామంలో మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంటమార్పిడి, సాగు నీటిని అదా చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ సూప్తసర్కార్, ఏడీఏ శాంతినిర్మల, యంఏం ఉమాశ్రీ, ఏఈఓలు పృథ్వీరాజ్, రాకేష్, దివ్య, రెబెక్క పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న సిర్పంగి స్వామి

వలిగొండ : కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని నాగారం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను ఆయన కలిసి మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు కొలతలు లేకుండా రోజువారి కూలీ రూ.600 చెల్లించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కేరళ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 20న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల శివ,ఏర్పుల పాండు, చిప్పలపల్లి శంకరయ్య,బల్లేపు స్వామి, పర్వతం గట్టు,గోళ్ళ వెంకటమ్మ, ఏర్పుల సబిత, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ ఫలితాల్లో 'జీనియస్' విద్యార్థుల ప్రతిభ



సుశీల్‌సింగ్

భువనగిరి : సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌కు చెందిన సుశీల్ సింగ్ కుశవాహా 500 మార్కులకు 479 మార్కులు సాధించారు. మొత్తం 69 మంది విద్యార్థులు 69 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి అభినందించారు. కార్య క్రమంలో పాఠశాల చైర్మన్ పడాల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్, నాగేందర్, ప్రి న్సిపల్ స్వర్ణలత, రవి, పీఈటీ శ్రీకాంత్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

రామన్నపేట : యువత క్రీడల్లో రాణించాలని గరిక ఫౌండేషన్ చైర్మన్ గరిక సత్యనారాయణ అన్నారు. రామన్నపేట క్రీడా మైదానంలో గరిక లక్ష్మమ్మ బచ్చయ్య కుమారుడు యాదగిరి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎండీ నాజర్, బొడ్డు సురేందర్‌రావు, ఎండీ జమీరుద్దీన్, వనం చంద్రశేఖర్, కోట సుధాకర్, పీఈటీ పెద్దబోయిన మణి, కొమ్ము రామస్వామి, గోదాసు ప్రవీన్, కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్, పల్లపు రవి, దండుగల శివరంజన్, సాయి, మీర్జా మజీద్ బేగ్, జింకల ప్రసాద్, ప్రవీన్, ప్రకాష్ పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



రాజాపేట : వాహనాలు తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు



మోటకొండూర్ : వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న ఎస్ఐ నాగుల ఉపేందర్

రాజాపేట : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని నెమిల క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్, ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్ లేని 60 మందిపై కేసులు నమోదు చేశారు. ఆయన వెంట ట్రాఫిక్ కానిస్టేబుళ్లు శ్రీధర్‌రెడ్డి, నరేష్, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

మోటకొండూర్ : మద్యం తాగి వాహనాలు నడపొద్దని ఎస్ఐ నాగుల ఉపేందర్ అన్నారు. మండలంలోని వర్టూర్-మోటకొండూర్ రోడ్డులో మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ పెట్టుకుని నడపాలన్నారు. తనిఖీల్లో కానిస్టేబుల్స్ జాన్‌రెడ్డి, మధు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

భువనగిరి : విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని తుక్కాపురం గ్రామంలో మంగళవారం జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాసాల రమేష్‌కు చెందిన గేదేలు రోజు మాదిరిగానే తన వ్యవసాయ బావి వద్ద మేత మేపుతుండగా పక్కనే మరో రైతు భూమి చుటూ ఏర్పాటు చేసిన కరెంట్ పెన్సింగ్‌కు తగిలి మృతి చెందింది. రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పో లీసులు తెలిపారు.

భూ భారతి చట్టంతో రైతులకు మేలు



మాట్లాడుతున్న తహసీల్దార్ లావణ్య

ఆత్మకూరు(ఎం) : భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరుగుతుందని తహసీల్దార్ లావణ్య అన్నారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా మంగళవారం మండలంలోని మొరిపిరాల, పల్లెపహాడ్‌లో గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. భూ భారతి చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ తహ సీల్దార్ శ్రీనువాసరెడ్డి, డీటీ ఎండీ షఫీయోద్దీన్, ఆర్ఐలు వై. మల్లికార్జునరావు, పాండు, సర్వేయర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలి

గుండాల : సీసీరోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించని కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని పలువురు నూనెగూడెం గ్రామస్తులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామం నుంచి వ్యవసాయ బావులకు వేసిన సీసీరోడ్డు ఏడాది గడువకముందే పగుళ్లు పట్టిందన్నారు. రోడ్డు మరమ్మతులు చేపట్టే వరకు బిల్లులు చెల్లించొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కప్పరి నాగిరెడ్డి, మచ్చ వివాకర్‌రెడ్డి, రాజశేఖరరెడ్డి, పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

దళారులపై కేసులు నమోదు



దూదివెంకటాపురం కొనుగోలు కేంద్రంలో విచారణ చేపడుతున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

రాజాపేట : రైతుల నుంచి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందేందుకు చూసిన దళారులపై మంగళవారం అధికారులు కేసులు నమోదు చేశారు. రాజాపేట మండలంలోని దూదివెంటాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో గ్రామానికి చెందిన కనకరత్నం, మహేష్ చిన్న, సన్నకారు రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మద్దతు ధరకు విక్రయిస్తూ అక్రమ లాభాలు పొందుతున్నారు. సమాచారం అందుకున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ డీసీఓ, సివిల్ సప్లయ్ డీఎం, రెవెన్యూ అధికారులతో కలిసి విచారణ చేపట్టారు. సుమారు 400 క్వింటాళ్ల ధాన్యం విక్రయించినట్లు తేలడంతో దళారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. సంబంధిత ఏఈఓ, ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జిలపై వేటు వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ అనిత, ఏఓ పద్మజ, పీఏసీఎస్ ఛైర్మెన్ భాస్కర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 20న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి పట్టణంలో మున్సిపాలిటీ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పూదరి రామచంద్ర, బట్టు కొండల్, కలకొండ మధు, రవి, ఉప్పు కుమారి, రాములు, గాయ పాక లక్ష్మీ నారాయణ, నిర్మల, సత్తమ్మ, బాబు, రేణుక, శాతమ్మ, వరమ్మ పాల్గొన్నారు.